# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

మంగళవారం 31 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 31, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12


**మంజీర తీరాన** ప్రజా ప్రవాహం పోటెత్తింది. నదికి ఇటువైపు బాన్సువాడ, అటువైపు జుక్కల్ ప్రాంతం.. గులాబీ వనంగా మారింది. బీఆర్ఎస్ సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు ప్రజానీకం వెల్లువెత్తింది. సీఎం కేసీఆర్ హాజరైన ఈ రెండు సభలు సూపర్ సక్సెస్ అయ్యాయి. ప్రజా సంద్రాన్ని తలపించిన జుక్కల్, బాన్సువాడ సభలు.. గులాబీ బలాన్ని చాటడమే కాదు. ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెత్తించేలా చేశాయి. బీఆర్ఎస్ అభ్యర్థులపై అభిమానంతో తరలివచ్చిన జన సమూహాన్ని చూసి కేసీఆర్ సైతం అచ్చెరువొందారు. గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూనే స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే హన్మంత్ షిండేలకు బంపర్ మెజార్టీ అందించాలని కోరారు. స్పీకర్‌ను లక్ష్మీపుత్రుడని అభివర్ణించిన కేసీఆర్.. బాన్సువాడను బంగారు కొండగా మార్చారని ప్రశంసించారు. హన్మంత్ షిండే ప్రజల మనిషి అని, ప్రజా సమస్యల కోసమే నిరంతరం తపిస్తుంటారని కితాబునిచ్చారు. పోచారం, షిండేను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

– నిజామాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

లోపలి పేజీల్లో

# మంజీర తీరాన జన ప్రవాహం

**గులాబీవనమైన జుక్కల్, బాన్సువాడ ప్రజా ఆశీర్వాద సభలకు పోటెత్తిన జనం**

**స్వచ్ఛందంగా తరలి వచ్చిన ప్రజానీకం**

**బీఆర్ఎస్ అభ్యర్థులను మరోసారి ఆశీర్వదించాలని కేసీఆర్ పిలుపు**

**సీఎం కేసీఆర్ టూర్ సూపర్ సక్సెస్**

## లక్ష్మీపుత్రుడికి లక్ష ఓట్ల మెజార్టీ ఖాయం

**ప్రజా నాయకుడు,** పెద్దమనిషి పోచారం శ్రీనివాసరెడ్డి. అజాత శత్రువు. ఎంత పెద్ద పదవిలో ఉన్నా రుబాబ్ చూపించని వ్యక్తి. అందుకే ఆయన అంటే నాకు, మంత్రులకు, అందరికీ గౌరవం. ఈ సభకు వచ్చిన జనాలను చూస్తుంటే పోచారం లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తడనిపిస్తుంది. ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తే వచ్చే ప్రభుత్వంలో సముచితమైన స్థానం దక్కుతుంది. పెద్ద పదవిని అలంకరిస్తాడు.

**- బానువాడ సభలో సీఎం కేసీఆర్**

## ప్రజల మనిషి షిండే

**జుక్కల్** ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఎంతో సౌమ్యుడు, ప్రజల మనిషి. నెలలో 25 రోజులు ప్రజల్లోనే ఉండే వ్యక్తి. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఏనాడూ నా వద్దకు వ్యక్తిగత పనుల గురించి రాలేదు. వచ్చినప్పుడల్లా నియోజకవర్గ ప్రజల సమస్యలు, సాదకబాధకాలను తీర్చాలని మాత్రమే కోరేవాడు. నాగమడుగు పూర్తి చేసి నియోజకవర్గానికి నీళ్ల సమస్యలేకుండా చూడాలని కోరిండు. జుక్కల్‌లో ఇంకా చేయాల్సి పనులు ఉన్నాయి. షిండేను భారీ మెజార్టీతో గెలిపించండి. మిగిలిన పనులన్నీ పూర్తి చేయిస్తాడు.

**-జుక్కల్ సభలో ముఖ్యమంత్రి**



ప్రజలకు నమస్కరిస్తున్న షిండే

అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

అభివాదం చేస్తున్న స్పీకర్ పోచారం



బాన్సువాడ సభకు హాజరైన అశేష జనవాహిని